నటనలో శిక్షణ కోర్సులు ఎక్కడ?

బీఎస్సీ (ఎలక్ట్రానిక్స్) గత ఏడాది పూర్తిచేశాను. నటన అంటే చాలా ఇష్టం. దీంట్లో కోర్సులు ఏ కాలేజీల్లో అందుబాటులో ఉన్నాయి? - ఎ.వేణు

■ నటన అంటే చాలా ఇష్టం అన్నారు. కానీ ఇప్పటివరకు మీరు నటన ఎక్కడైనా నేర్చుకొన్నారా, ఏమైనా సాధన చేశారా? పాఠశాల, కళాశాలల్లో నటించిన అనుభవం ఉందా? కొన్ని శిక్షణ సంస్థలు నటనకు సంబంధించిన ప్రోగ్రాంలో ప్రవేశం కల్పించడానికి నటనలో పూర్వానుభవం కూడా ఉండాలని ఆశిస్తాయి. నటనలో ప్రాథమిక కోర్సులు చేయాలనుకుంటే- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాల్లో డిప్లొమా ప్రోగ్రాములు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్‌లో వివిధ స్టూడియోల నుంచి కూడా నటనకు సంబంధించిన అనేక స్వల్పకాలిక వర్క్‌షాపులు ఉన్నాయి. అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియా, రామానాయుడు ఫిల్మ్ స్కూల్, దాదాసాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్‌స్టడీస్, మధు ఫిలిం ఇన్‌స్టిట్యూట్, మయూఖ మొదలైన సంస్థల్లో ఫిల్మ్ యాక్టింగ్ కోర్సులు ఉన్నాయి. ఏదైనా నట శిక్షణ సంస్థలో చేరేముందు, ఆ సంస్థ విశ్వసనీయత తెలుసుకోండి. మీకు ఇప్పటికే థియేటర్ యాక్టింగ్‌లో కొంత శిక్షణ, అనుభవం ఉంటే నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, బెంగళూరులో ఒక సంవత్సరం యాక్టింగ్ కోర్సు చేయొచ్చు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా దిల్లీలో మూడేళ్ల ప్రోగ్రాం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పుణేలో రెండేళ్ల యాక్టింగ్ కోర్సు ఉంది. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీలు థియేటర్ ఆర్ట్స్‌లో మాస్టర్స్ కోర్సుల్ని అందిస్తున్నాయి. నటనలో రాణించాలంటే.. నైపుణ్యాలతో పాటు అనుభవం, సామర్థ్యం, పరిజ్ఞానం కూడా చాలా అవసరం.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

పట్టు వీడకుండా ప్రయత్నించా!

మూడు సర్కారీ కొలువులు సాధించిన భవ్య

ఒకటి కాదు రెండు కాదు, ఎనిమిదేళ్ల సుదీర్ఘ ప్రయాణం. పగలూ రాత్రీ తేడా లేకుండా పుస్తకాలతో కుస్తీ. అనుకోని వైఫల్యాలు, ఎక్కడ తప్పు జరుగుతుందో తెలుసుకునేసరికే ఏటికేడాది తరిగిపోయే సమయం. అయినా అలుపెరగని కృషితో కోరుకున్న కొలువు సాధించారు గుంటూరుకు చెందిన వట్టికూటి భవ్య. సివిల్స్ ఆరో ప్రయత్నంలో ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (ఐఆర్ఎంఎస్)కు ఎంపికయ్యారు. లక్ష్య సాధనలో ఎన్నో ఆటుపోట్లు చూసిన ఆమె.. వాటిని మనతో పంచుకుంటున్నారిలా..

మాది గుంటూరు జిల్లా పొన్నూరు. ఇంటర్‌లో 982 మార్కులు రావడంతో విజ్ఞాన్ కళాశాలలో ఇంజినీరింగ్ - కంప్యూటర్ సైన్స్ ఫ్రీ సీటు దొరికింది. ఏటా మంచి మార్కులు సంపాదిస్తూ ఆ కోర్సు పూర్తి చేశాను. అయితే పేరుకు కంప్యూటర్ సైన్స్ చదివినా, చిన్నప్పటి నుంచి నాకు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఆలోచన ఉండేది. అందువల్ల ప్రాంగణ ఎంపికల్లో టీసీఎస్ వంటి కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చినా చేరలేదు. సివిల్స్ రాయాలనే ఆలోచనతో దిల్లీలో కోచింగ్‌కు వెళ్లాను. ఆర్ట్స్ సబ్జెక్టులు తెలియకపోవడం, పోటీ పరీక్షలకు కొత్త కావడంతో ఏడాదిపాటు అక్కడే తరగతులకు హాజరయ్యాను. 2016లో కోచింగ్ మొదలుపెట్టి వరుసగా పరీక్షలు రాశాను.

మొదటిసారి ప్రిలిమ్స్ కూడా పాసవ్వలేదు. 2018లో చేసిన ప్రయత్నంలో ఇంటర్వ్యూ వరకూ వెళ్లాను, కానీ 6 మార్కులతో సర్వీస్ రాలేదు. మళ్లీ 3, 4, 5 ప్రయత్నాల్లో ప్రిలిమ్స్ క్లియర్ అయినా, మెయిన్స్ పాసవ్వకపోవడంతో ఇంటర్వ్యూ అవకాశం లేకపోయింది. అదే సమయంలో రాష్ట్ర సర్వీసులు కూడా రాయాలనే ఆలోచన కలిగింది. 2022 గ్రూప్-1 ఫలితాల్లో ఎంపీడీవోగా ఉద్యోగం లభించింది. అందులో చేరాక సివిల్స్ ఆఖరి ప్రయత్నంగా రాశాను. ఇంటర్వ్యూ వరకూ వెళ్లినా మొదటి జాబితాలో ఉద్యోగం రాలేదు. ఆ తర్వాత స్పోర్ట్స్ అథారిటీలో అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టుల ఇంటర్వ్యూకు పిలుపొచ్చింది. అది ఉత్తీర్ణురాలని కావడంతో ఆ ఉద్యోగం లభించింది. దీంతో ఎంపీడీవో పోస్టుకు రాజీనామా చేసి దిల్లీ వెళ్లి ఉద్యోగంలో చేరాను. ఆ తర్వాత వచ్చిన సివిల్స్ రిజర్వ్ జాబితాలో నా పేరు ఉండటంతోపాటు ఐఆర్ఎంఎస్ సర్వీసుకు ఎంపికయ్యాను.

ఒత్తిడిగా అనిపిస్తే..

ఎప్పుడైనా ఒత్తిడిగా అనిపిస్తే మంచి మంచి తెలుగు పుస్తకాలు చదివేదాన్ని. యోగా, వాకింగ్ వంటివి తరచూ చేయడంతోపాటు అప్పుడప్పుడు సరదాగా సినిమాలు చూశాను. రోజంతా ఒకే సబ్జెక్టు చదివితే నాకు ఫోకస్ ఉండేది కాదు, అందువల్ల రోజును నాలుగు భాగాలుగా చేసుకుని నాలుగు విభిన్నమైన సబ్జెక్టులు ప్రణాళిక ప్రకారం చదివాను. సివిల్స్ రాయాలి అనుకునే విద్యార్థులు మరో ఆప్షన్ కూడా ఆలోచించుకుని ఉండటం చాలా అవసరం. ఎందుకంటే ఇక్కడ సక్సెస్ రేటు చాలా తక్కువ. ప్రతిసారీ విజయం రాకపోవచ్చు కానీ పట్టుదలతో ప్రయత్నిస్తే తప్పకుండా అనుకున్నది చేయగలుగుతాం. చివరిగా నేను చెప్పేది ఒక్కటే.. ప్రయత్నలోపం లేకుండా కష్టపడితే ఎక్కడో ఒక చోట కచ్చితంగా విజయం లభిస్తుంది!

అలా ఇన్నేళ్ల ప్రయత్నం తర్వాత వరుసగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి!

అంత సులువేమీ కాదు..

అయితే ఇదేమీ అంత సులభంగా జరిగిపోలేదు. మా నాన్న లాయర్, అమ్మ గృహిణి. చెల్లి కూడా నాన్న బాటలోనే లా చదువును ఎంచుకుంది. కానీ నేను మాత్రం ప్రభుత్వ ఉద్యోగంపై ఆసక్తితో ఇటుగా వచ్చాను. అకడమిక్‌గా చిన్నప్పటి నుంచి అంత మంచి మార్కులు ఉన్న నేను పోటీ పరీక్షల్లో నాలుగేళ్లు వరుసగా వైఫల్యాలు ఎందుకు చూశానో అర్థం అయ్యేది కాదు. చెప్పేవారు కూడా ఎవరూ లేకపోవడంతో ప్రతి పరీక్ష తర్వాత నాకు నేనే సమీక్ష చేసుకుంటూ, ఎక్కడ వెనకపడ్డానో తెలుసుకుంటూ, తప్పులు సరిదిద్దుకుంటూ చదివా. బహుశా దీనికే అంత సమయం పట్టి ఉండొచ్చు. కానీ అది మాత్రం చాలా ఒత్తిడితో కూడుకున్న ప్రక్రియ. ప్రతిసారీ పరీక్ష ఫెయిల్ అయినప్పుడు ఆ బాధను మాటల్లో చెప్పలేం. కానీ వీలైనంత త్వరగా దాన్నుంచి బయటకు వచ్చి మళ్లీ చదువులో పడ్డాను. ఒక్కోసారి మనకు బాధపడే సమయం కూడా ఉండదు. పరీక్ష పోయిన పదిరోజుల కల్లా మరో నోటిఫికేషన్ వచ్చేది. వెంటనే సన్నద్ధత మొదలవ్వాలి. అందువల్ల మానసికంగా చాలా బలంగా ప్రయత్నించాలి.

ఉపయోగపడిన శిక్షణ

కోచింగ్ అందరికీ తప్పనిసరి అని చెప్పను, కానీ నాకు పరీక్ష గురించి పూర్తిస్థాయి అవగాహన రావడానికి ఇది సహాయపడింది. మొదటి పదినెలల తర్వాత సొంతంగా చదువుకున్నాను. మొత్తం పాఠ్యపుస్తకాలు చదివాను, షార్ట్ నోట్స్ ప్రిపేర్ చేసుకున్నాను. ప్రతిరోజూ కరెంట్ అఫైర్స్ చూస్తూ వాటిని సబ్జెక్టుకు అనుసంధానం చేసుకుని చదివేదాన్ని. ఏ ఇంటర్వ్యూ ముందైనా మాక్ ఇంటర్వ్యూలకు వెళ్లేదాన్ని. అలా దాదాపు 15 ఇంటర్వ్యూలు చేసి ఉంటా. అక్కడి వారు చెప్పే రివ్యూ నన్ను నేను సరిచేసుకోవడంలో బాగా సహాయపడింది.

కొవిడ్ సమయంలో ఇంటికి వచ్చేసి అప్పటి నుంచి సగటున రోజుకు 8 నుంచి 10 గంటలు చదివేదాన్ని. మొదట ప్రాథమికాంశాలతో ఉన్న పుస్తకాలు చదివి తర్వాత అడ్వాన్స్‌డ్ స్థాయికి వెళ్లేదాన్ని. వీలైనన్ని ఎక్కువ టెస్ట్ సిరీస్‌లు రాయడంతోపాటు మెటీరియల్‌ను వీలైనంత తక్కువ మాత్రమే ఎంచుకునేదాన్ని. ఒకే మెటీరియల్ ఎక్కువసార్లు చదవడం వల్ల పరీక్షలో బాగా రాయగలుగుతాం. ఆఖరి నిమిషంలో రివిజన్ చేయడం కూడా సులభం అవుతుంది.

ఆన్‌లైన్ టీచింగ్.. అవకాశం ఉందిగా!



సంప్రదాయ పద్ధతుల్లో ఉపాధ్యాయ ఉద్యోగం పొందడం ప్రస్తుత పరిస్థితుల్లో అంత సులువేం కాదు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు రావడమే కష్టం, వచ్చినా విపరీతమైన పోటీని తట్టుకుని నిలబడాలి. చదువు పూర్తయిన తర్వాత కూడా ఏళ్లతరబడి ప్రిపరేషన్‌లో కాలం గడపాలి. అలా అని ప్రైవేటుగా ప్రయత్నిద్దాం అనుకుంటే ఆ రంగంలో టీచర్లకు ఉన్న ఒత్తిళ్లు అన్నీఇన్నీ కావు.. ప్రవేశాల సంఖ్య పెంచడం దగ్గర్నుంచి విద్యార్థి పరీక్ష పాసయ్యే వరకూ ఏ చిన్న ఇబ్బంది వచ్చినా అటు యాజమాన్యాలు, ఇటు తల్లిదండ్రులు టీచర్లనే బాధ్యులను చేస్తున్న సందర్భాలు అనేకం. ఇటువంటి పరిస్థితుల్లో టీచింగ్‌పై ఆసక్తి ఉన్నవారికి 'ఆన్‌లైన్ టీచింగ్' ఒక సమర్థమైన కెరియర్ అవకాశంగా కనిపిస్తోంది.

● చాలా మంది ఆన్‌లైన్ టీచింగ్ ఉన్నత విద్యారంగంలో కొన్ని ప్రత్యేకమైన కోర్సులకు మాత్రమే పరిమితం అనుకుంటారు. కానీ ప్రస్తుతం వీరికి కేజీ నుంచి పీజీ వరకూ అన్ని తరగతులకూ బోధించేలా అవకాశాలున్నాయి. సంప్రదాయ రీతిలో తరగతులను దాటి, విద్యార్థులకు శిక్షణ అందివ్వడానికి సంస్థలు రిమోట్ టీచర్లపై ఆధారపడుతున్నాయి. కొందరికి పరిశ్రమల్లో ఉద్యోగులకు శిక్షణ ఇచ్చే విధంగానూ, మరికొందరికి కరిక్యులమ్స్ సిద్ధం చేసే విధంగా కూడా ఉద్యోగాలుంటున్నాయి. ఇప్పటికీ అనేక విద్యాసంస్థలు ఆన్‌లైన్‌లో విద్యార్థులకు తర్ఫీదునందిస్తూ ఉండటం వల్ల ఆన్‌లైన్ టీచర్లు, ట్యూటర్లు, ఎడ్యుకేటర్లకు డిమాండ్ పెరుగుతోంది.

బోధన.. ఒక అద్భుతమైన కెరియర్. జ్ఞానాన్ని భవిష్యత్తు తరాలకు పంచుతూ, వారి భవితకు పునాదులు వేసే ఇటువంటి బాధ్యతాయుతమైన కెరియర్‌లోకి వెళ్లాలని ఎందరో కలలు కంటారు. వారి కలల సాకారానికి ఇప్పటి ఆధునిక పరిజ్ఞానం మరిన్ని కొత్త అవకాశాలు కల్పిస్తోంది!

● ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌గా విద్యార్థులకు బోధించే సంస్థల్లో ఇటువంటి ఉద్యోగాలున్నాయి. ఫుల్‌స్టాక్ అకాడమీ, గ్రేట్ మైండ్స్, కల్పన్.. వంటి ఎన్నో సంస్థలు ఇలా అవకాశాలు ఇస్తున్నాయి. వీటిలో మరో ముఖ్యమైన లక్షణం- నచ్చిన చోట నుంచి పని చేసుకునే అవకాశం ఉండటం. వివిధ కారణాలతో ఆఫీసులకు వెళ్లలేనివారు, ఊరు మారలేనివారు, ఇంటి బాధ్యతలో ఉండే వారికి.. ఇవి చక్కని మార్గాలను అందివ్వగలవు.

● ఇలా ఆన్‌లైన్ టీచింగ్ ఉద్యోగాలు చూపించేందుకు సంస్థలు కూడా ప్రత్యేకమైన విభాగాలను నడుపుతున్నాయి. వాటిలో పేరు నమోదు చేసుకుని, తాజా ఖాళీల వివరాలు తెలుసుకోవచ్చు. వీటిలో తొలుత గంటల లెక్కన పారితోషికం తీసుకుంటూ నచ్చితే నెలంతా పనిచేస్తూ జీతం వచ్చేలా మాట్లాడుకోవచ్చు. సాధారణ తరగతుల నుంచి ఉన్నత విద్యాంశాల వరకూ, ప్రవేశ పరీక్షల నుంచి పోటీ పరీక్షల వరకూ.. దేనికి సంబంధించిన సబ్జెక్టులో పరిజ్ఞానం ఉన్నా, ఇలా ఆన్‌లైన్ టీచర్‌గా రాణించే అవకాశం ఉంది. ఇందుకు కంప్యూటర్/ల్యాప్‌టాప్, బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ ఉంటే సరిపోతుంది.

● అయితే సాధారణ పద్ధతులతో పోలిస్తే ఆన్‌లైన్ టీచర్లు మరిన్ని వినూత్నమైన విధానాలను అన్వేషించి బోధించాలని సంస్థలు కోరుకుంటున్నాయి. అలాగే వివిధ ట్రైనింగ్ సెషన్లు, సర్టిఫికేషన్ కోర్సులు వారి ద్వారా చేస్తూ నిరంతరం సబ్జెక్టుకు పదును పెడుతూ ఉండాలని ఆశిస్తున్నాయి.

ఎలా?

ఇలా ఆన్‌లైన్ టీచర్లుగా ఎంపిక చేసుకుంటున్న సంస్థలు తొలుత అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాయి. ఎంపిక చేసిన ప్రొఫైల్స్‌కు తమ నియమనిబంధనలు అనుసరించి ప్రాథమిక స్థాయిలో స్క్రీనింగ్ నిర్వహిస్తున్నాయి. అనంతరం అభ్యర్థులు డెమో క్లాసులు చెప్పాలి. అక్కడా విజయవంతం అయిన వారిని పూర్తిస్థాయిలో రిక్రూట్ చేసుకుంటున్నాయి. ఇలా వీరు చెప్పే వాటిలో రికార్డెడ్ తరగతులతోపాటుగా లైవ్ సెషన్స్ కూడా ఉంటున్నాయి.

● ఇటువంటి ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో బోధించేందుకు సాధారణంగా సంప్రదాయ రీతిలో ఎలాంటి విద్యార్హతలు, అనుభవం ఉండాలో, ఇక్కడ కూడా అవే అవసరం. అయితే వాటికి అదనంగా కనీస టెక్నికల్ పరిజ్ఞానం ఉండాలి. స్కిల్‌షేర్, యుడెమీ, వేదాంతు వంటి అనేక వేదికలతోపాటు యూట్యూబ్ ఆధారంగా పనిచేసే వాటిలోనూ ఈ విధమైన కెరియర్‌ను నిర్మించుకోవచ్చు.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ముంబయిలోని ఐఆర్ఈఎల్‌లో మేనేజర్‌లు

ముంబయిలోని ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్ - శాశ్వత ప్రాతిపదికన 10 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. మేనేజర్ (టెక్నికల్) 2. డిప్యూటీ మేనేజర్ (టెక్నికల్) 3. అసిస్టెంట్ మేనేజర్ (టెక్నికల్)
అర్హత: ఇంజినీరింగ్‌తో పాటు ఫీల్డ్ అనుభవం.
వయసు: మేనేజర్ పోస్టుకు 35 ఏళ్లు, డిప్యూటీ మేనేజర్‌కు 32 ఏళ్లు, అసిస్టెంట్ మేనేజర్‌కు 28 ఏళ్లు మించరాదు.
వేతనం: నెలకు మేనేజర్‌కు రూ.60,000- రూ.1,80,000, డిప్యూటీ మేనేజర్‌కు రూ.50,000 - రూ.1,60,000, అసిస్టెంట్ మేనేజర్ రూ.40,000 - రూ.1,40,000.
దరఖాస్తుకు చివరి తేదీ: 21-03-2024
ఎంపిక: ఇంటర్వ్యూ, సైకోమెట్రిక్ టెస్ట్
దరఖాస్తు రుసుము: జనరల్ అభ్యర్థులకు రూ.500, ఎస్సీ, ఎస్టీ ఈఎస్ఎమ్ అభ్యర్థులకు మినహాయింపు ఉంటుంది.
వెబ్‌సైట్: https://www.irel.co.in/careers

మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్‌లో ..

హైదరాబాద్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్- 12 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
★ డైరెక్టర్: 03 ★ ఫ్యాకల్టీ మెంబర్: 06
★ అసోసియేట్ ఫ్యాకల్టీ మెంబర్: 02
★ అసిస్టెంట్ రిజిస్ట్రార్: 01
అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో మాస్టర్ డిగ్రీతో పాటు పని అనుభవం.
వయసు: 35 సంవత్సరాలు మించరాదు.
దరఖాస్తుకు చివరి తేదీ: 29-03-2024
వెబ్‌సైట్: https://www.nimsme.org

జిప్‌మర్‌లో స్పెషలిస్ట్ గ్రేడ్ II పోస్టులు

పుదుచ్చేరి, జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (జిప్‌మర్)- 10 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
★ స్పెషలిస్ట్ గ్రేడ్ II: 09 ★ చైల్డ్ సైకాలజిస్ట్: 01
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీతో పాటు పని అనుభవం.
వేతనం: నెలకు స్పెషలిస్ట్ గ్రేడ్ II పోస్టుకు రూ.67,000, చైల్డ్ సైకాలజిస్ట్‌కు రూ.56,100.
వయసు: స్పెషలిస్ట్ గ్రేడ్ II పోస్టుకు 40 ఏళ్లు, చైల్డ్ సైకాలజిస్ట్ పోస్టుకు 35 ఏళ్లు మించరాదు.
దరఖాస్తుకు చివరి తేదీ: 06-05-2024
వెబ్‌సైట్: https://jipmer.edu.in/announcement/jobs

చదువు

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలు ఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా: **చదువు,** ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ - 501 512 edc@eenadu.in

GATE 2023 స్కోరుతో అవకాశాలివిగో!

Graduate Aptitude Test in Engineering

2 సంస్థల్లో 377 ఇంజినీర్ ట్రెయినీలు

నాల్కోలో మొత్తం 277 గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రెయినీ పోస్టుల్లో అన్‌రిజర్వుడ్‌కు 116, ఈడబ్ల్యూఎస్‌లకు 27, ఓబీసీ (ఎన్‌సీఎల్)కు 72, ఎస్సీలకు 44, ఎస్టీలకు 18 కేటాయించారు. వివిధ ఇంజినీరింగ్ బ్రాంచిల్లోని పోస్టులకు ఏ అర్హతలుండాలో చూద్దాం.

మెకానికల్: 127. మెకానికల్/ ప్రొడక్షన్ ఇంజినీరింగ్ ఫుల్‌టైమ్ డిగ్రీ పాసవ్వాలి.

ఎలక్ట్రికల్: 100. ఎలక్ట్రికల్/ పవర్ ఇంజినీరింగ్ పూర్తిచేయాలి.

ఇన్‌స్ట్రుమెంటేషన్: 20. ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్/ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ఉత్తీర్ణులవ్వాలి.

మెటలర్జీ: 10. మెటలర్జికల్ ఇంజినీరింగ్ పాసవ్వాలి.

కెమికల్: 13. కెమికల్ ఇంజినీరింగ్/ ఎంటెక్ ఇన్ అప్లైడ్ కెమిస్ట్రీ ఉత్తీర్ణులవ్వాలి.

కెమిస్ట్రీ: 7. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ లేదా ఏఐసీ పూర్తిచేయాలి.

ఇంజినీరింగ్/ పోస్ట్ గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే పర్సనల్ ఇంటర్వ్యూ సమయానికి పరీక్ష పాసవ్వాలి.

02.04.2024 నాటికి అభ్యర్థుల వయసు 30 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసులో.. ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్)కు 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు 10-15 సంవత్సరాల సడలింపు ఉంటుంది.

దరఖాస్తు ఫీజు జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.500. డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులు, ఇతరులకు రూ.100.

ఎంపిక: గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్-2023 (గేట్-2023)లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల జాబితాను తయారుచేస్తారు. అభ్యర్థులను 1:10 నిష్పత్తిలో పర్సనల్ ఇంటర్వ్యూకు ఎంపికచేస్తారు. గేట్ మార్కులకు 90 శాతం, పర్సనల్ ఇంటర్వ్యూకు 10 శాతం వెయిటేజీ ఉంటుంది.

ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరంపాటు 'ఆన్ ద జాబ్ ట్రెయినింగ్' ఉంటుంది. ఈ సమయంలో నాల్కోకు చెందిన దేశ, విదేశాల్లోని యూనిట్లు/ ఆఫీసుల్లో ఎక్కడైనా నియమిస్తారు.



దరఖాస్తుకు చివరి తేదీ: 02.04.2024
వెబ్‌సైట్: http://www.nalcoindia.com/

తెహ్రీ హైడ్రోలో...

తెహ్రీ హైడ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (టీహెచ్‌డీసీ) మొత్తం 100 ఇంజినీర్ ట్రెయినీ పోస్టులున్నాయి. అన్‌రిజర్వుడ్‌కు 47, ఎస్సీలకు 13, ఎస్టీలకు 06, ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు 25, ఈడబ్ల్యూఎస్‌లకు 09 కేటాయించారు.

దరఖాస్తు ఫీజు రూ.600. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్-సర్వీస్‌మెన్/ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు/ ప్రాజెక్టు వల్ల ముంపునకు గురైన ప్రాంతాలకు చెందిన అభ్యర్థులకు ఫీజు లేదు.

1. **ఇంజినీర్ ట్రెయినీ-సివిల్-40:** సివిల్ ఇంజినీరింగ్‌లో ఫుల్ టైమ్ బీఈ/బీటెక్/ బీఎస్సీ (ఇంజినీరింగ్) 65 శాతం మార్కులతో పాసవ్వాలి.
2. **ఈటీ-ఎలక్ట్రికల్-25:** ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ (పవర్)/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ అండ్ హైవోల్టేజ్/ పవర్ ఇంజినీరింగ్‌లో ఫుల్‌టైమ్ బీఈ/బీటెక్/ బీఎస్సీ (ఇంజినీరింగ్ 65 శాతం మార్కులతో పాసవ్వాలి.
3. **ఈటీ-మెకానికల్-30:** మెకానికల్/ మెకానికల్ అండ్ ఆటోమేషన్ ఇంజినీరింగ్‌లో బీఈ/బీటెక్/ బీఎస్సీ (ఇంజినీరింగ్) 65 శాతం మార్కులతో పాసవ్వాలి.
4. **ఈటీ-ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్-05:** ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్‌లో బీఈ/బీటెక్/ బీఎస్సీ (ఇంజినీరింగ్) 65 శాతం మార్కులతో పాసవ్వాలి.

◆ అన్ని పోస్టులకూ గరిష్ఠ వయసు 30 సంవత్సరాలు. దరఖాస్తు ఫీజు రూ.600. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్-సర్వీస్‌మెన్/ డిపార్ట్‌మెంట్ అభ్యర్థులకు ఫీజు లేదు.

ఎంపిక: గేట్-2023 స్కోరు ఆధారంగా అభ్యర్థుల జాబితాను తయారుచేసి గ్రూప్ డిస్కుషన్, పర్సనల్ ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు.

◆ గేట్-2023 స్కోర్‌కు 75 శాతం, గ్రూప్ డిస్కుషన్‌కు 10 శాతం, పర్సనల్ ఇంటర్వ్యూకు 15 శాతం వెయిటేజీ ఇస్తారు.

◆ ఇంటర్వ్యూలో అన్‌రిజర్వుడ్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 50 శాతం, ఓబీసీ (ఎన్‌సీఎల్), ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ/ ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులు 30 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 29.03.2024
వెబ్‌సైట్: https://www.thdc.co.in/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: వాంట్ దట్ ఫ్రాంచైజ్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: మార్చి 20
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఈమెయిల్ మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, సేల్స్ పిచ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/532ce0

సిద్ధి వినాయక క్రియేటివ్ ల్యాబ్స్‌లో

1. వీడియో ఎడిటింగ్/ మేకింగ్

స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 19
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇల్‌స్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/addfa8

2. టెలికాలింగ్

స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: మార్చి 18
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్, హిందీ, తెలుగు మాట్లాడటం, ఇంటర్‌పర్సనల్ స్కిల్స్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-వర్డ్, నెగోషియేషన్ అండ్ ప్రాబ్లమ్-సాల్వింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b13081

లీడ్ జనరేషన్

సంస్థ: టీ-హబ్ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: మార్చి 19
అర్హతలు: అడోబ్ ఇల్‌స్ట్రేటర్, ఫొటోషాప్, కేన్వా, లీడ్ జనరేషన్, మార్కెట్ రిసెర్చ్, ఎంఎస్-పవర్ పాయింట్, ఆపరేషన్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/15553c

గ్రాఫిక్ డిజైన్

సంస్థ: మాంక్‌సేస్ సూపర్ ఫుడ్స్
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: మార్చి 21
అర్హతలు: అడోబ్ ఫొటోషాప్, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b54b82

హైదరాబాద్, అహ్మదాబాద్‌ల్లో

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: కోడింగ్ జూనియర్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: మార్చి 16
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఫేస్‌బుక్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/cf499c

విశాఖపట్నంలో

మార్కెటింగ్

సంస్థ: స్కైలార్క్ ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: మార్చి 19
అర్హతలు: మార్కెట్ అనాలిసిస్, మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/4a84e6

విశాఖ, హైదరాబాద్‌ల్లో

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: రాక్స్‌టహ్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: మార్చి 20
అర్హతలు: డ